కెరటం
( సామాన్యుడి ఆయుధం ) న్యూస్
శనివారం 15 ఫిబ్రవరి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ


## సర్దార్ పటేల్ స్టేడియంలో వసతుల ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



5

# తప్పులతడకగా కులగణన...

**ఎంపీ వద్దిరాజు రవిచంద్ర విమర్శ**

**శాస్త్రీయంగా మరోమారు సర్వే నిర్వహించాలి..**



హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

తప్పులతడక సర్వేను బుట్టదాఖలు చేసి కులగణనలో ప్రజలందరిని భాగస్వాములను చేసి తాజాగా, శాస్త్రీయంగా రీసర్వే చేపట్టాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇటీవల జరిపించిన సర్వే,నిండు శాసనసభ సాక్షిగా వెల్లడించిన నివేదిక చిత్తు కాగితంతో సమానమన్నారు. హైదరాబాద్ తెలంగాణ భవన్ లో శుక్రవారం మధ్యాహ్నం ఎంపీ రవిచంద్ర విలేకరుల సమావేశంలో మాట్లాడారు.ప్రభుత్వం ఆషామాషీగా, తూతూమంత్రంగా సర్వే జరిపించిందని, చిత్తశుద్ధి లోపించిందన్న నిర్ణయానికి వచ్చిన బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలు దానిని పూర్తిగా తిరస్కరించారన్నారు. రాష్ట్ర ఏర్పాటు జరిగిన తొలినాళ్లలోనే (2014 ఆగస్ట్ 17వతేదీన) మహానేత కేసీఆర్ ఒక రోజులో జరిపించిన సమగ్ర కుటుంబ సర్వేలో దేశవిదేశాల నుంచి వచ్చిన తెలంగాణ వాళ్లంతా పాల్గొన్న విషయాన్ని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం బీసీల జనసంఖ్య కోటి 85లక్షల 61వేల 856 (1,85,61,856) కాగా (51శాతం),10ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే కోటి 64లక్షల 9వేల 179 (1,64,09,179)(46.25%)అని పేర్కొనడం విడ్డూరంగా, బీసీ జనాభా 21లక్షల 52వేల 677 తగ్గినట్లు మిగతా 2లో..

## మార్కెట్‌కు పోటెత్తుతున్న మిర్చి..

- ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు, పాలకవర్గం
- రైతు బంధును సద్వినియోగం చేసుకోవాలని సూచన

5






## కులగణన సర్వేలో మున్నూరు కాపు జనాభా తప్పుడు లెక్క

- ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలి
- హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలి
- ఈనెల 17న కలెక్టరేట్ ప్రజావాణి లో వినతులు అందజేయాలి

3

## రైతు అవగాహనకు విశేష స్పందన...

- మామిడి, పామాయిల్ సాగుపై రైతుల ఆసక్తి...
- చీడ, పీడలు, తెగుళ్లపై వివరించిన శాస్త్ర వేత్తలు, అధికారులు

3



## రేపు పదవ తరగతి ప్రతిభా పాటవ పరీక్ష

- ఖమ్మం సైన్స్ మ్యూజియం ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య




**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

పదవతరగతి విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ఆదివారం జిల్లా సైన్స్ మ్యూజియం లో నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. ఈనెల 12 న ఖమ్మం జిల్లా వ్యాపితంగా మండల స్థాయిలో ప్రతిభా పాటవ పరీక్ష నిర్వహించి ప్రతిభ చూపిన మొదటి ముగ్గురు ను జిల్లా స్థాయి కి ఎంపిక చేసామని, అలా ఎంపికైన అరవైమూడు మంది విద్యార్థులు జిల్లాలలోని 214 పాఠశాలల ప్రతినిధులు గా తమ ప్రతిభ ప్రదర్శించనున్నారని పుల్లయ్య చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి ఇ. సోమశేఖరశర్మ జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పరీక్ష ను ప్రారంభిస్తారని, ఈపరీక్షకు జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికాలయాల నుండి ముగ్గురు చొప్పున పాల్గొంటున్నారు అని ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తెలిపారు. జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పరీక్ష కు ఎంపికైన ప్రతి విద్యార్థికి పరీక్ష సామాగ్రి కిట్ తోపాటు పార్టిసిపేషన్ సర్టిఫికెట్ బహుకరిస్తామని పుల్లయ్య చెప్పారు.

## సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకం-మాజీ ఎంపీ నామ



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

బంజారా గిరిజన సమాజానికి ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. నేడు ఆ మహనీయుడి జయంతి సందర్భంగా సేవాలాల్ ను స్మరించుకుంటూ శుక్రవారం ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. సేవాలాల్ మహారాజ్ సమాజ సేవకు, సామాజిక సమానత్వానికి చేసిన కృషి ప్రతి ఒక్కరికీ మార్గదర్శకమని కొనియాడారు. బంజారా తెగల అభివృద్ధి, హక్కుల పరిరక్షణ కోసం ఆయన పాటు పడటం ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బంజారా సమాజం ఐక్యంగా ఉంటూ, విద్యా, ఉపాధి రంగాల్లో మరింత పురోగమించాలని నామ ఆకాంక్షించారు. సేవాలాల్ మహారాజ్ బోధనలు నేటి తరానికి దిశానిర్దేశం చేస్తాయని నామ తెలిపారు. సేవాలాల్ మహారాజ్ తన జీవితాన్ని తండాల్లోని మూఢనమ్మకాలను, సామాజిక అన్యాయాలను ఎదిరించి, నిరక్షరాస్యతను తగ్గించేందుకు, ఆర్థిక అసమానతలను తగ్గించేందుకు ఉద్యమంలా కృషి చేశారు. సేవే తన లక్ష్యంగా, సత్యం, సమానత్వం తన ఆయుధాలుగా నమ్మి, కేవలం మాటల్లో కాకుండా ప్రతి కార్యాన్ని ఆచరణలో పెట్టి, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని నామ వెల్లడించారు.

# తప్పులతడకగా కులగణన...

(మొదటిపేజీ తరువాయి..)

చూపడం అసంబద్ధంగా ఉందని ఎంపీ వద్దిరాజు తెలిపారు.ప్రతి పదేళ్లకొకసారి కేంద్ర ప్రభుత్వం అధికారికంగా జరిపించే లెక్కల ప్రకారం జనాభా 13.5 శాతం పెరుగుతుందన్నారు. ఎన్నికల సంఘం ప్రకటించిన ఓటర్లు 3 కోట్ల 35లక్షలు కాగా,18ఏళ్ల లోపు వాళ్లు 25% ఉంటారనే,3 కోట్ల 90 లక్షల మందికి పైగా ఉన్న ఆధార్ కార్డుల ప్రకారం జనాభా 4 కోట్ల 30 లక్షలకు మించుతుందన్నారు. ఇదిలావుంటే రాష్ట్ర ప్రభుత్వం జరిపించిన సర్వేలో మొత్తం జనాభానే 3 కోట్ల 54 లక్షల 77 వేల 554 (3,54,77,554)అని పేర్కొందని,ఇది ఎస్ కే ఎస్ నివేదిక కంటే కూడా 9 లక్షల 18 వేల 242 (9,18,242) తక్కువ అని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలను అణచివేసే, అన్యాయం చేయాలనే దురుద్దేశంతోనే సర్వే అశాస్త్రీయంగా జరిపించిందని ఆయన మండిపడ్డారు.సర్వేపై పాలకులు వితండవాదంతో కుల సంఘాలపై ఎదురుదాడికి దిగారని.. బీఆర్ఎస్,కుల సంఘాలు లెక్కలతో సహా అది బోగస్ అని నిరూపించడంతో, ప్రజల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ప్రభుత్వం దిగొచ్చిందన్నారు. తిరిగి జరుపనున్న కులగణనను అందులో పాల్గొనని 3.1శాతం మందికే పరిమితం చేయకుండా, ఎన్యూమరేటర్స్ ప్రతి ఇంటికి విధిగా వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో మొత్తానికి మొత్తం చేపట్టాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు. అర్థంపర్థం లేని కాలమ్స్,57 ప్రశ్నలతో ప్రజలను అయోమయానికి గురి చేయకుండా, సామాజిక వర్గం (కులం) తెలుసుకునేందుకు రెండు మూడు కాలమ్స్‌తో సర్వేను సమగ్రంగా జరిపించాలని, వివరాలను చిత్తశుద్ధితో వెల్లడించాలని ఆయన కోరారు.అలాగే, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికలలో 42శాతం, తెలంగాణ తొట్టతొలి అసెంబ్లీలో అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తీర్మానాన్ని అనుసరించి చట్టసభల్లో 33శాతం రిజర్వేషన్స్ అమలునకు చిత్తశుద్ధితో కృషి చేయాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని డిమాండ్ చేశారు. ఇందుకోసం అఖిల పక్షాన్ని ప్రధాని నరేంద్రమోడీ వద్దకు తీసుకెళ్లాలని, ఓబీసీ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, ఓబీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలంటూ ప్రధానిపై మరింత వత్తిడి పెంచుదామన్నారు. జనాభా దామాషా ప్రకారం చూస్తే మంత్రిమండలిలో 9మంది బీసీలకు గాను కేవలం ఇద్దరు మాత్రమే ఉన్నారని, ఖాళీగా 6 స్థానాలను బీసీలకే కేటాయించాలని ఎంపీ వద్దిరాజు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కోతి కిశోర్, వివేక్ రాజు, కొండపల్లి శ్రీనివాస్ యాదవ్, గోపగాని రఘు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పుట్టిన రోజున విరివిగా మొక్కలు నాటాలి

**ఎంపీ వద్దిరాజు పిలుపు**

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధ్యక్షులు, మహానేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఈనెల 17వతేదీ పెద్ద సంఖ్యలో మొక్కలు నాటాల్సిందిగా పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలకు పిలుపునిచ్చారు. కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గ్రీన్ ఇండియా ఛాలెంజ్, హరితసేన, ఇగ్నైటింగ్ మైండ్స్ ప్రచురించిన, చేపట్టిన వృక్షార్చన పోస్టర్లను ఎంపీ రవిచంద్ర ఆవిష్కరించారు. హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం రవిచంద్రతో బీఆర్ఎస్వీ నాయకులు ఏన్.ఏన్.రాజు ప్రజాపతి, బొలిశెట్టి నితిన్, ప్రవీణ్ చారి,నాగరాజులు వృక్షార్చన పోస్టర్లను ఆవిష్కరింపజేశారు.ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,మన భావితరాల వారికి స్వచ్ఛమైన ప్రాణవాయువు అందించేందుకు, వాతావరణ సమతుల్యాన్ని కాపాడడానికి పెద్ద ఎత్తున మొక్కల్ని నాటాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పెట్టి, అన్ని విధాలా అభివృద్ధి చేసిన మహనీయులు కేసీఆర్ పుట్టినరోజు మనమందరం కూడా మూడు, అంతకుమించి మొక్కలు నాటుదామన్నారు. ఈ బృహత్తరమైన కార్యంలో భాగస్వాములై దిగ్విజయం చేయాల్సిందిగా బీఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు, శ్రేయోభిలాషులకు ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర సన్నిహితులు మరికల్ పోత సుధీర్ కుమార్, జనార్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# రైతు అవగాహనకు విశేష స్పందన...

- **మామిడి, పామాయిల్ సాగుపై రైతుల ఆసక్తి...**
- **చీడ, పీడలు, తెగుళ్లపై వివరించిన శాస్త్ర వేత్తలు, అధికారులు**



ఎర్రుపాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి

ఎర్రుపాలెం మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో మామిడి, ఆయిల్ పామ్, పట్టుపురుగుల పెంపకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి మధుసూదన్ ఆయిల్ ఫామ్ తోటలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పట్టుపురుగుల శాఖ అధికారి ముత్యాలు పట్టుపురుగుల పెంపకం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం, వైరా ఉద్యాన శాస్త్రవేత్త డా. వి. చైతన్య మామిడి పూత - పిందె సమయంలో తీసుకోవాలి ్సన జాగ్రత్తలు, ఎరువుల యాజమాన్యం మరియు పోషకాలు ఆవశ్యకత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర మండలం, ఉద్యాన శాఖ అధికారి, విష్ణు ప్రస్తుతం ఉద్యాన పంటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో, ఎర్రుపాలెం మండల వ్యవసాయధికారి సాయి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం వైరా ప్రోగ్రాం కోఆర్డినేటర్, డా. కే.రవి కుమార్ మామిడిలో ఆశించే చీడపీడలు, వాటి యాజమాన్యం గురించి సమగ్రంగా వివరించారు. పూత - పిందె దశలో ఉన్న మామిడిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.. తేనెమంచు పురుగు, పిండినల్లి, పొలుసు పురుగు అధికంగా ఉన్న తోటలలో ఇమిడాక్లోప్రిడ్ 0,3 మి.లీ, వేపనూనె 2.5 మి.లీ లీటరు నీటికి కలిపి చెట్టు కాండము, కొమ్మల నుండి ఆకుల వరకు పూర్తిగా తడిచేటట్లు పిచికారి చేయాలి. పాదులు చేసి, చెట్ల మొదలు చుట్టూ పాలిథీన్ పేపర్ అడుగు ఎత్తు వరకు కట్టి దానికి జిగురు పూసినట్లయితే పిండినల్లి పిల్ల పురుగులు పైకి పాకకుండా ఆపవచ్చును. తోటలో ముఖ్యంగా ఎండు పుల్లలున్న కొమ్మల్ని విరిచి, చెట్ల పరిసరాలను శుభ్రంగా వుంచి, నిద్ర దశలో వుండే పురుగుల్ని బహిర్గతం చేయాలి. గాలి వెలుతురు చొరబడగలి గిన చెట్లపై పురుగుల పెరుగుదల తక్కువగా ఉంటుంది. చెట్ల మొదళ్ళలో చెద పురుగులు, వృద్ధి కాకుండా చెట్లకు 4-6 అడుగుల ఎత్తు వరకు బోర్డో పేస్టు సంవత్సరానికి రెండుసార్లు పూయాలి. ముట్టె పురుగుల ఉధృతిని గుర్తించే నిమిత్తం, చెట్ల పరిసరాల్లో, మొదలు పగుళ్ళలో వెతికి వాటి అదుపు కొరకు కాయ పెరిగే సమయంలో 2 మి.లీ, మోనోక్రోటోఫాస్ ను లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. మామి డిని పూత సమయంలో అశించే బూడిద తెగులు, మచ్చ తెగుళ్ళను తగ్గించే నిమిత్తం కార్బండాజిమ్ 1 గ్రా లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. మామిడి పండు ఈగల్ని తగ్గించే నిమిత్తం మిథైల్ యుజినాల్ ఎరల్ని వాడాలి. పూత, మొగ్గదశలో 13:0:45 మందు 10 గ్రా, 5 గ్రా. యూరియా ను లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. రాతి మంగు రాకుండా నల్లపూత దశలో, తామర పురుగు నివారణకు 2 మి.లీ. ఫిప్రోనిల్ లీటరు నీటికి చొప్పున కలిపి పిచికారి చేసుకోవాలి. పిందె గోళీకాయ దశకు చేరినప్పుడు ఒక తేలికపాటి తడి ఇవ్వడం ద్వారా కాయ బాగా పెరుగుతుందని వారు తెలిపారు..

# కులగణ సర్వేలో మున్నూరు కాపు జనాభా తప్పుడు లెక్క

- **ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలి**
- **హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభ ను విజయవంతం చేయాలి**
- **ఈనెల 17న కలెక్టరేట్ ప్రజావాణి లో వినతులు అందజేయాలి**




ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన కులగణన సర్వేలో 22 శాతం ఉన్న మున్నూరుకాపు కుల జనాభాను మూడున్నర శాతం తక్కువగా చూపించడాన్ని అసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ,జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరరావు తప్పుబట్టారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈసందర్భంగా వారు మాట్లాడారు.ఐరాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల పైచిలుగా ఉన్న తమను సర్వేలో 14 లక్షలని తక్కువగా చూపించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో 28 లక్షలని,ప్రస్తుత ప్రభుత్వం 13 లక్షలని చూపించడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే రీ సర్వే నిర్వహించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు సర్వేను వ్యతిరేకిస్తూ త్వరలో హైద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్ లో 10 లక్షల జనాభతో రాజకీయ పార్టీలకు అతీతంగా జరిగే బహిరంగ సభను మున్నూరుకాపు లు విజయవంతం చేయాలని కోరారు. ప్రభుత్వం రీ సర్వే నిర్వహించాలని ఈనెల 17న ఆయా జిల్లా కలెక్టరేట్‌లలో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్లకు వినతిపత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు. జనాభా లెక్కలో తక్కువచేసి తమను చూపంచడం వల్ల రిజర్వేషన్ ప్రతీపాదికన అందించే సంక్షేమ ఫలాలు, ఉద్యోగాలు,రాజకీయ పార్టీల సీట్ల కేటాయింపులో తమకు తీవ్ర అన్యాయం జరుగనుందని ఆవేదన వ్యక్తంచేశారు. స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్ళైన ఇప్పటికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్ల ప్రాతిపదిక నేటికి ఎస్సి,ఎస్టీ,బీసీ,మైనార్టీ ఆర్థికంగా వెనుకబడినటు వంటి బడుగు బలహీన వర్గాల ప్రజలకు వారి సంక్షేమ ఫలాలు దూరమవ్వడం బాధాకరం అన్నారు.రిజర్వేషన్ లో మాసంఖ్యను తగ్గించి, మా మాత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన ప్రభుత్వానికి భవిష్యత్‌లో తగిన గుణపాఠం తప్పదని హెచ్చరి ంచారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పసుపులేటి దేవేందర్, మున్నూరుకాపు ట్రస్ట్ బోర్డ్ అధ్యక్షులు మేకల బిక్షమయ్య,పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ మారిశెట్టి వెంకటేశ్వర రావు, సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ మానుకోటసత్యనారాయణ (మాధురి మధు) తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పల్లా జాన్‌రాములు 13వ వర్ధంతి కార్యక్రమం

- **బడుగు బలహీన పేద ప్రజలకి ఇంటి స్థలాలు ఇచ్చిన ఘన చరిత్ర సిపిఎందే**
- **సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్**
- **పల్లా జాన్ రాములు గారిని ఆదర్శంగా తీసుకోవాలి**
- **సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం**



ఖమ్మం టౌన్, కెరటం న్యూస్

స్థానిక స్టేషన్ రోడ్డు సిపిఎం వన్ టౌన్ మండల పార్టీ కార్యాలయం లో సీనియర్ కామ్రేడ్ పల్లా జాన్ రాములు 13 వర్ధంతి కార్యక్రమం చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎర్ర శ్రీకాంత్ గారు మాట్లాడుతూ పల్లా జాన్ రాములు గారు ఉన్నంతకాలం సిపిఎం పార్టీ అంటిపెట్టుకొని పేద ప్రజలకి అనేక కార్యక్రమాలు ఎంతో మంది పేద ప్రజలకి ఇంటి స్థలాలు ఇచ్చిన చరిత్ర ఉంది అదేవిధంగా ప్రతి ఒక్క కుటుంబానికి ఆదర్శప్రాయంగా ఉన్నారు. రానున్న రోజుల్లో కూడా పార్టీ సభ్యులు ప్రతి ఒక్కరు కూడా జాన్ రాములును ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని చెప్పారు ఈ కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్ గారు మాట్లాడుతూ అన్ని సిపిఎం పార్టీని బలోభేదం చేయడానికి రానున్న రోజుల్లో ప్రతి ఒక్క కార్యకర్త ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాల్సిన అవసరం ఉంది. సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రంఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ సభ్యులు ఎంఏ జబ్బర్, సిపిఎం పార్టీ వన్ టౌన్ కార్యదర్శి నాగులు మీరా ,మహిళా సంఘం రాష్ట్ర నాయకులు బేగం, మహిళా సంఘం వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శిలు, ఫరీదా, అజిత, డివైఎఫ్ఐ వన్ టౌన్ అధ్యక్ష కార్యదర్శులు రావులపాటి నాగరాజు , కూరపాటి శ్రీనివాస్ ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పి సుధాకర్, భాస్కర్, ఊరుకొండ సురేష్ ,పుట్టా రవి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు మనువడు సమర్థ్ పుట్టినరోజు వేడుకలు





హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మనవడు సమర్థ్ పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి.ఎంపీ రవిచంద్ర అన్న వద్దిరాజు దేవేందర్ కుమారుడు నాగరాజు - డాక్టర్ అర్చితల కొడుకు సమర్థ్ రెండో పుట్టినరోజు సందర్భంగా హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని నివాసంలో గురువారం రాత్రి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తమ ఆశీస్సులు అందజేశారు.సమర్థ్ చేత పెద్ద నాయినమ్మ వద్దిరాజు శశిరేఖ,తాతలు-నాయినమ్మలు వద్దిరాజు దేవేందర్-ఇందిర, వద్దిరాజు రవిచంద్ర-విజయలక్ష్మి, వద్దిరాజు వెంకటేశ్వర్లు -ఉమా మహేశ్వరి,తాత-అమ్మమ్మ బర్మా చక్రపాణి-విద్యలు కేక్ కట్ చేయించి, అక్షింతలు వేసి ఆశీర్వదిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.అలాగే, ముత్తాత-అమ్మమ్మ అమ్మ ఆకుల రాజయ్య-స్వరూపారాణి, పెద్ద నాన్న వద్దిరాజు శ్రీనివాస్,మేనత్త డాక్టర్ గంగుల గంగాభవాని, పెద్దమ్మ వద్దిరాజు అనీల,మామయ్య డాక్టర్ జే.ఏన్.వెంకట్,మేనత్త-మామయ్య బోరిగం మాధవి-విజయ్ లు సమర్థ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి తమ ఆశీస్సులు అందజేశారు.ఈ వేడుకలలో ఎంపీ రవిచంద్ర సన్నిహితులు ముద్దు వినోద్,మరికల్ పోత సుధీర్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొని చిన్నారి సమర్థ్ ను ఆశీర్వదించారు.సమర్థ్ బాబాయిలు వద్దిరాజు ప్రీతమ్, వద్దిరాజు గిరినందన్, మేనమామ బర్మా బన్నీ బాబు,బావలు రిశ్వంత్, గంగుల సనవ్,గంగుల సౌరవ్,హృదిత్య,అక్క వద్దిరాజు సహస్రిక లు హ్యాపీ బర్త్ డే చెప్పారు.

## ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం




హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను విశ్వశాంతి దీక్షాపరులు పూజ్య గురూజీ బ్రహ్మశ్రీ శ్రీకృష్ణ చాముండేశ్వర మహర్షి కలిసి మహాశివరాత్రి దివ్య మహోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా కోరుతూ ఆహ్వానించారు. మహాశివరాత్రి సందర్భంగా కూకట్ పల్లి కైత్లాపూర్ మైదానంలో సాయంత్రం జరిగే మహోత్సవానికి విశిష్ట అతిథిగా హాజరు కావలసిందిగా కోరారు.ఈ మేరకు మహర్షి తన శిష్యుడు పవన్ శర్మతో పాటు శుక్రవారం సాయంత్రం ఎంపీ రవిచంద్ర-విజయలక్ష్మి దంపతులకు ఆహ్వానపత్రికను అందజేశారు. గంగాజలంతో పుణ్య దంపతులు రవిచంద్ర-విజయలక్ష్మిలకు ఆశీర్వచనాలు పలికారు.

# క్రాప్ వెల్ సీఎస్-9 సీడ్స్ మిరపలో

# ఇప్పుడిదే బ్రాండ్...



- విత్తనాల అధీకృత డిస్ట్రిబ్యూటర్ ఎన్ రమేష్
- నీలకుర్తి గ్రామంలో మిరప క్షేత్ర ప్రదర్శన సక్సెస్..
- పలు ప్రాంతాలనుండి తరలివచ్చిన అన్నదాతలు
- అధిక దిగుబడి సాధించిన రైతుకు సన్మానం



**మరిపెడ, కెరటం న్యూస్ ప్రతినిధి**

అన్నదాతలు మెచ్చేలా... వారికి అధిక దిగుబడులు సాధించేలా క్రాఫ్ వెల్ సీడ్స్ వారి సీ ఎస్ 9 అనే హైబ్రిడ్ మిరప విత్తనం రైతులకు సిరుల పంట కురిపిస్తోందని ఆ కంపెనీ ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ ఎన్ రమేష్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ బంగ్లా మండలం నీలకుర్తి గ్రామంలో వ్యవసాయ క్షేత్ర ప్రదర్శన జరిగింది. ఈ





సందర్భంగా వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన రైతులు, డీలర్లు, నర్సరీ నిర్వాహకులు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ఆథరైజ్డ్ డిస్ట్రిబ్యూటర్ రమేష్ మాట్లాడుతూ.. ఈ ఏడాది ఎక్కువ ప్రాంతాల్లో నల్లి వైరస్... తెగుళ్లతో రైతులు తీవ్రంగా నష్టపోయారని.. కానీ క్రాప్ వెల్ సీడ్స్ వారి సిఎస్ 9 రకం విత్తనాలు సాగుచేసిన రైతులు అధిక దిగుబడులు సాధిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు బాలు నాయక్, రామదాసు, రఘు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంచి దిగుబడులు సాధించిన బాలునాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. మిరప విత్తనాలు కావలసిన వారు 9849800907 ఫోన్ నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

**హైబ్రిడ్ మిరపలో సరికొత్త దిగుబడులు....సీఎస్ 9 రకం విత్తనాలు**

ప్రస్తుతం వివిధ రకాల వైరస్ తెగుళ్లతో తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు ఒకవైపు ఆందోళన చెందుతుండగా.... మరోవైపు అధిక వర్షాలను, అసాధారణ పరిస్థితులను, ప్రకృతి ప్రకోపాన్ని తట్టుకుని సి ఎస్ 9 అనే క్రాప్ వెల్ సీడ్ మిరప విత్తనాలు అంచనాలకు మించి దిగుబడులు సాధిస్తున్నాయని కంపెనీ అధికృత డీలర్ రమేష్ అన్నారు. వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన రైతులతో ఆయన మాట్లాడుతూ... కళ్ల ముందు నాణ్యమైన పంట... అంచనాలకు మించి దిగుబడులు మంచి ఫలితాలు ఇస్తున్నాయి అన్నారు. రైతుల్లో మంచి నమ్మకం ఏర్పడిందన్నారు. ఇప్పటికే అనేకమంది రైతులు తమకు ఫోన్ చేసి సిఎస్ 9 విత్తనాలు కావాలని అడుగుతున్నారని రమేష్ తెలిపారు. సీజన్లో అందరు మెచ్చేలా... అందరు కోరుకునేలా... సిఎస్ 9 విత్తనాలు సాధ్యమైనంత ఎక్కువమందికి అందించేలా ప్రయత్నం చేస్తామన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు రామదాసు, రఘు, బాలు నాయక్ తదితరులు మాట్లాడుతూ.... సిఎస్ 9 అనే రకం విత్తనాలు రైతులకు నమ్మకమైన దిగుబడులు అందిస్తున్నాయని తెలియజేశారు. రాబోవు రోజుల్లో తామంతా ఇదే విత్తనాలు సాగు చేస్తామని వారు ముక్తకంఠంతో తెలిపారు.









# సర్దార్ పటేల్ స్టేడియంలో వసతుల ఏర్పాట్లు

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

క్రీడాకారులను ప్రోత్సహించడానికి భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని సర్దార్ పటేల్ స్టేడియంలో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం ను సందర్శించారు. పటేల్ మైదానంలోని స్విమ్మింగ్ పూల్, షటిల్ బాడ్మింటన్ కోర్టులు, స్కేటింగ్ శిక్షణ రోప్, జిమ్నాస్టిక్స్ హాల్, లాన్ టెన్నిస్ కోర్టు, ఆర్చరీ కేంద్రం, వాల్ బాల్ కోర్టు, ఓపెన్ జిమ్, నెట్ క్రికెట్ గ్రౌండ్, వ్యాయామ కేంద్రం, నడక మార్గం, ఇన్ డోర్ గేమ్, స్టేడియంలో అవుట్‌డోర్ ప్రాంతాలను కలియతిరిగి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాకారులకు మెరుగైన క్రీడావసతులు



కల్పించడంతో పాటు సర్దార్ పటేల్ స్టేడియంను క్రీడా కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన సౌకర్యాల ఏర్పాటు, అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ, క్రీడావసతుల కల్పనపై సంబందిత అధికారులతో కలెక్టర్ ఆరా తీశారు. క్రీడా అవసరాలను దష్టిలో ఉంచుకొని స్టేడియంలో మరిన్ని మెరుగైన సౌకర్యాలు కలిపించాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అక్కడి పరిస్థితులను స్వయంగా చూసి చేపట్టాల్సిన మార్పులు చేర్పులను సూచించారు. ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా ప్రాంగణంను తీర్చిదిద్దాలని, స్టేడియం స్థితిగతులపై మౌళిక సదుపాయాల కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.

స్టేడియంలో ఫర్నీచర్, విద్యుత్ పరికరాలు, శానిటేషన్ విభాగం, గోడల ఎత్తు పెంపు, కనీస మరమ్మత్తులు తక్షణనమే పనులు చేసేందుకు ఏర్పాటు చేయాలని అన్నారు. దానికి సంబంధించిన అంచనాలను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్రీడాకారుల అవసరాలను గుర్తించి త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. అలాగే లైటింగ్‌లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా సరిచూసుకోవాలని సూచించారు. అనంతరం పోటీ క్రీడలకు శిక్షణ పొందుతున్న క్రీడాకారులతో కలెక్టర్ ముచ్చటించారు. ఇంకా ఏమీ సౌకర్యాలు కావాలని అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారులకు పౌష్టికాహారం, పండ్లు ఇవ్వాలని, వారికి ట్రాక్ సూట్స్, స్పోర్ట్స్ షూ, అవసరమైన క్రీడా సామాగ్రి అందించాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా క్రీడల అభివృద్ధి, యువజన సంక్షేమ అధికారి సునీల్ రెడ్డి, కోచ్ మతీన్, మున్సిపల్ అధికారులు తదితరులు ఉన్నారు.

# కంటిపాపను కాపాడుకుందాం

- **సర్వేంద్రియానాం నయనం ప్రధానం**
- **సృష్టిలో కంటి చూపుతోనే సర్వం**
- **శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి**
- **శ్రీ బాలాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు**






**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

"సర్వేంద్రియానాం నయనం ప్రధానం" అని, కంటి చూపు లేకపోతే ఈ సృష్టి శూన్యమని శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి అభిప్రాయపడ్డారు. అలాంటి చూపును పదిలంగా కాపాడుకోవాలని కోరారు. శ్రీ బాలాజీ ఫౌండేషన్ సారధ్యంలో, వాసన్ ఐ కేర్ సౌజన్యంతో శుక్రవారం ఖమ్మంలోని శ్రీ బాలాజీ కార్పొరేట్ ఆఫీసులో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య పరీక్షల్లో ఆయన పాల్గొన్నారు. ఆయన కూడా వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సంధర్భంగా రవి మాట్లాడుతూ వయసు మీరుతున్న కొద్దీ కంటి చూపు మందగించడం సర్వసాధారణమన్నారు. 40 ఏళ్ళ వయసు దాటిన తర్వాత ఏడాదికి ఒకసారి కంటి వైద్య పరీక్షలు చేయించుకోవడం అవసరమని పేర్కొన్నారు. అలాగే చూపు మందగించకుండా ఉండటానికి "ఎ" విటమిన్ కలిగిన ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో 4 వందల పైచిలుకు మంది కంటి పరీక్షలు చేయించుకోగా వారికి, బీపీ, షుగర్ వంటి టెస్టులు కూడా చేశారు. ఈ కార్యక్రమంలో కొనిజర్ల మాజీ ఎంపీపీ గోసు మధు, ఆఫీసు, మార్కెటింగ్ సిబ్బందితో పాటు వాసన్ ఐ కేర్ సిబ్బంది అఫ్సర్, వెంకటేష్, గోపి చందు, తేజస్విని పాల్గొన్నారు.

# మార్కెట్‌కు పోటెత్తుతున్న మిర్చి..

- **ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో అధికారులు, పాలకవర్గం**
- **రైతు బంధును సద్వినియోగం చేసుకోవాలని సూచన**

**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం మార్కెట్ యార్డునకు రైతులు వివిధ ప్రాంతముల నుండి ప్రతి రోజు సుమారు 65000 నుండి 75000 మరియు పై చిలుకు మిర్చి బస్తాలు అమ్మకమునకు తీసుక వస్తున్నారు. బస్తాల రాబడులు ఎక్కువగా ఉన్నందున రాత్రి వేళలో గేట్ల వద్ద సిబ్బందిని ఉంచి ముందుగా షెడ్డుల్లో బస్తాలు దిగుమతి చేయించి ఆ తదుపరి బహిరంగ ప్రదేశములలో బస్తాలు ఉంచేలా నిర్ణయించారు. యార్డ్ లో ట్రాలీ ఆటోలు తిరుగుటకు ఉన్న తెల్ల గీతలో కూడా పంట బస్తాలు ఉంచవద్దని సూచించారు. తోలకాలు తొందరగా జరగడానికి తగు చర్యలు



తీసుకోవాలని ఆదేశించారు. జెండా పాట, ఆ తదుపరి ధరల నిర్ణయం తదుపరి కాంటాలు నిర్వహించి బస్తాలు సజావుగా బయటకు తరిలించుటకు ముందుగా గేట్ వద్ద బస్తాలు కాంటాలు నిర్వహించి దశల వారీగా యార్డ్ ఖాళీ చేయించి మరుసటి రోజుకు రైతులకు యార్డ్ అందుబాటులో ఉండవలెనని అందుకు కమిషన్ దారులు, వ్యాపారస్తులు, ఆటో ట్రాలీ సంఘం మరియు దడవాయి సంఘం వారితో సమావేశం ఏర్పాటు చేసి అందరూ సహకరించి మార్కెట్ సిబ్బంది సమయానుకూల సూచనలతో యార్డ్ క్రయవిక్రయలు సజావుగా నడపవలేనని

ప్రాంతీయ మార్కెటింగ్ సంచాలకులు (వరంగల్) తగు సూచనలను జారీ చేయనైనది. ఇట్టి విషయములో ఎవరు సహకరించకున్న తగు చర్యలు తీసుకుంటామని తెలుపుతూ మొత్తం సమీక్షలో తోలకము బండ్లు మరియు దాడువాయిల విషయములో కొంత ఇబ్బంది కలదనేవిషయాన్ని మార్కెట్ లోని వర్గాలు సుచించనైనది. ఇట్టి విషయములను గౌరవ మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు దృష్టికి తీసుక వెళ్ళి గలమని తెలుపనైనది. అంతేకాకుండా చైర్మన్, వైస్ చైర్మన్ కార్యదర్శి మరియు సిబ్బందితో మార్కెట్ యార్డ్ కలియ తిరిగి ధరలు తెలుసుకున్నారు. రైతులు రైతు బంధు పథకం వినియోగించుకోవాలని కోరడమైనది. ఇట్టి పథకం ద్వారా రైతులు తమ మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజిలో నిలువ ఉంచి అట్టి విలువలో 75శాతం లేదా రూ.2,00,000 మించకుండా ఋణం పొందవచ్చని తెలిపినారు. ఇట్టి మొత్తం 180 రోజుల వరకు ఎటువంటి వడ్డీ లేదు. తరువాత నామమాత్రపు వడ్డీ ఉంటుందనీ కావున రైతు సోదరులు వినియోగించుకోగలరని కోరారు.

# పాలేరులో కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరికలు

**గులాబీ కండువా కప్పి స్వాగతించిన ఎమ్మెల్సీ తాతా మధు**

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి సొంత నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన గ్రామ శాఖ నాయకులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలన తెలంగాణ ప్రజల భవిష్యత్తుకు పెను ప్రమాదంగా భావిస్తూ.. కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపిన నాయకులు... తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష కేసీఆర్ గారి పాలనే.. బిఆర్ఎస్ ప్రభుత్వం హయంలోనే రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగింది...అంటూ పాలేరు నియోజకవర్గం నుండి పలువురు కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ లో చేరారు. ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ నందు పాలేరు



నియోజకవర్గం, తిరుమలయపాలెం మండలం జల్లేపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదరి వీరస్వామి, అన్నపర్తి పరశురాం, సురేష్ మరియు 30 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీనుండి ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ నాయకులను మరియు బిఆర్ఎస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్న 30 కుటుంబాలను పార్టీ కండువా కప్పి సాదరంగా





పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ ఈ కార్యక్రమంలో తిరుమలయపాలెం మండలం అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, రూరల్ బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం వేణు, దీవల శ్రీనివాసరావు, పోట్ల జగదీష్, పోట్ల నాగేశ్వరరావు, అనపర్తి ఉప్పలయ్య, అన్నపర్తి ఎల్లయ్య, సందర బోయిన పాపారావు, ఇండ్ల సురేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.